**రిపోర్టర్లు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు 8125972476


క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక


**భారత్ మరో ఘనత**

మలేరియా వ్యాక్సిన్ 'అడ్‌ఫాల్సివాక్స్' అభివృద్ధి 2


EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక 297 | సోమవారం 21 జూలై 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8


## పహల్గాం దాడి, సిందూర్‌పై చర్చకు సిద్ధం



### ప్రతిపక్షాల డిమాండ్‌తో చర్చకు కేంద్రం అంగీకారం

**నేటి నుంచి పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు**

**ఆగస్టు 21 వరకు కొనసాగనున్న సమావేశాలు**

**17 బిల్లులు ఆమోదానికి ప్రభుత్వం యోచన**

**వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయనున్న ప్రతిపక్షాలు**

న్యూఢిల్లీ, జూలై20

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ ఘటనలపై ఉభయ సభలు చర్చించనున్నాయి. ఆగస్టు 21 వరకు 21 రోజులపాటు జరగనున్న ఈ సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలు న్నాయి. పార్లమెంటు ఉభయ సభల్లో 8 కొత్త బిల్లులతో సహా 17 బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియో హెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాండీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటితోపాటు ఇన్‌కం ట్యాక్స్-2025 బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంటు ముందుకు రానుంది. కాగా, ఆపరేషన్ సిందూర్ తరువాత ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని ఇండియా బ్లాక్ పార్టీలు పట్టుబట్టాయి. కానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధ పడలేదు. భారత్, పాక్ కాల్పుల్లో 5 యుద్ధ విమానాలు నేలకూలాయని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, కాల్పుల విరమణ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు నిలదీయనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదా పున రుద్ధరణ అంశాలపై ప్రతిపక్షాలు చర్చలకు పట్టుబట్టే అవ కాశాలున్నాయి. వీటితో పాటు

మిగతా 2లో



## బోనమెత్తిన భాగ్యనగరం

**పాతబస్తీలో ఘనంగా బోనాల వేడుకలు**

**ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రులు, నేతలు**

హైదరాబాద్, జూలై20 (క్విక్ టుడే న్యూస్):

ఆషాడ మాసం ఆఖరి ఆదివారం బోనాల పండగ వేళ భాగ్యనగరంలో పండగవాతా వరణం నెలకొంది. అమ్మల కన్నా మాయమ్మ సల్లంగా సూడమ్మ అంటూ భక్తులు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్నారు. వర్షాలు కురవాలని పిల్లాపాపలు, పాడి, పంటలు బాగుండాలని వేడుకున్నారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున కుమ్మరిబోనం సమర్పించడంతో ప్రారంభమైన బోనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. భక్తుల బోనాలు, శివసత్తుల ఆటలు, పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వం తరపున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ముదిరాజ్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పీసీసీ అధ్యక్షుడు సహా కాంగ్రెస్ పార్టీ పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పలువురు నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ

మిగతా 2లో



## జులై 23 నుంచి యూకే, మాల్దీవుల్లో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, జూలై20 :

ప్రధాని మోడీ జులై 23 నుండి 26 వరకు యుకె మరియు మాల్దీవులను సందర్శిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) ఆదివారం వెల్లడించింది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆహ్వానం మేరకు ప్రధాని రెండు రోజుల పాటు యుకెలో పర్యటించనున్నారని, అలాగే మాల్దీవుల అధ్యక్షులు ముయిజ్జు ఆహ్వానం మేరకు మాల్దీవులకు వెళ్లనున్నారని ఎంఇఎ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, భారత్ -యుకె ద్వైపాక్షిక సంబంధాలపై కీర్ స్టార్మర్‌తో విస్తృత చర్చలు జరుపుతారని ప్రకటన పేర్కొంది. వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత మరియు ఆవిష్కరణలు, రక్షణ మరియు భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (సిఎస్‌పి) పురోగతిని ఇరుపక్షాలు సమీక్షిస్తామయని పేర్కొంది. ప్రాంతీయ మరియు ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై వారు అభి ప్రాయాలను కూడా మార్పిడి చేసుకుంటారని పేర్కొంది. తన అధికారిక పర్యటనలో ప్రధాని మోడీ కింగ్ చార్లెస్ 3ని కూడా కలిసే అవకాశం ఉందని తెలిపింది. జులై 26న జరగనున్న మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకలకు ప్రధాని మోడీని 'గౌరవ అతిథి' గా ఆహ్వానించారని తెలిపింది. తర్వాత ముయిజ్జుతో సమావేశమై పలు అంశాలపై చర్చలు జరుపుతారని పేర్కొంది. ముఖ్యంగా సమగ్ర ఆర్థిక మరియు సముద్ర భద్రతా భాగస్వామ్యం అమలును కూడా ఇరువురు నేతలు సమీక్షిస్తారని పత్రికా ప్రకటన పేర్కొంది.

## ఆగస్టు 1 వరకు ఎంపీ మిథున్ రెడ్డికి రిమాండ్

**ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏసీబీ కోర్టు**

**రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలింపు**




అమరావతి, జూలై20 (క్విక్ టుడే న్యూస్):

ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసులో కీలక నిందితుడిగా (ఏ4) ఉన్న మిథున్ రెడ్డిని శనివారం రాత్రి 8:30 గంటల సమయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అరెస్టు చేసింది. విజయవాడలోని సిట్ కార్యాలయంలో సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం మిథున్ రెడ్డిని అరెస్టు చేసినట్లు సిట్ అధికారులు ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆదివారం విజయవాడ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డిని హాజ రుపర్చగా, కోర్టు ఆయనకు ఆగస్టు 1 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. దాంతో ఆయనను రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించారు. రాజమండ్రి జైలు వద్ద వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు జైలు గేటు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, కార్యకర్తలను అడ్డుకున్నారు. నేరుగా వాహనంలోనే జైలులోపలికి తీసుకెళ్లారు. దాంతో కార్యకర్తలు వెనుదిరిగారు. ఈ కేసులో లిక్కర్ పాలసీ రూపకల్పన, షెల్ కంపెనీలకు ముడుపుల సరఫరా, ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్‌లో మిథున్ రెడ్డి ప్రమేయం ఉన్నట్లు సిట్ ఆరోపిస్తోంది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకు 300 పేజీల ప్రాథమిక చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది, ఇందులో 268 మంది సాక్షులను విచారించినట్లు, రూ.62 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు తెలిపింది. కాగా, వైసీపీ నాయకులు మిథున్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించారు. మిథున్ రెడ్డి తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్షతో కూడినదని, మిథున్ ఎలాంటి తప్పు చేయలేదని, చట్టపరంగా నిర్దోషిగా బయటకు వస్తాడని అన్నారు.




## రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటు నగదు పురస్కారం

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, జూలై20 (క్విక్ టుడే న్యూస్):

ప్రఖ్యాత గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీకి చెందిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ అవార్డును అందుకున్నారు. సొంత కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రపంచ వేదికపై తెలుగు పాటకు ఖ్యాతిని తీసుకొచ్చిన రాహుల్ సిప్లిగంజ్ కి కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్ పేరును ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని చెప్పారు. ఆ మేరకు ఆదివారం పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్ కు నజరానా ప్రకటించారు.

## వియత్నాం తీరంలో విషాదం



**పడవ బోల్తా పడి 34 మంది మృతి**

**11 మందిని కాపాడిన రెస్క్యూ బృందాలు**

న్యూఢిల్లీ, జూలై20:

వియత్నాం తీరంలో విషాదం చోటుచేసుకుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యాటకులతో వెళ్తున్న ఓ పడవ మునిగిపోవడంతో 34 మంది మరణించారు. మరో 8 మంది గల్లంతయ్యారు. రెస్క్యూ బృందాలు 11 మందిని రక్షించాయి. పర్యాటకుల్లో దాదాపు 20 మంది చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, వియత్నాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన హా లాంగ్ బేకు 48 మంది పర్యాటకులు, ఐదుగురు సిబ్బందితో ఓ పడవ బయలుదేరింది. అయితే, ఆ సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బలమైన గాలులు వీయడంతో పడవ అదుపుతప్పి బోల్తా పడింది. విషయం తెలిసిన వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి దాదాపు నాలుగు గంటల పాటు శ్రమించి పలువురిని రక్షించాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని స్థానిక మీడియా తెలిపింది.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 21 జులై 2025
quicktodaynews.com


తరువాయి పేజీ..



# చర్చకు సిద్ధం

మహిళలపై దాడులు, నిరుద్యోగం, ధరలు పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం, అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన ఘటన వంటి అంశాలపై ప్రతిపక్షాలు లేవనెత్తేందుకు సిద్ధపడ్డాయి.

### వాడివేడిగా అఖిలపక్ష సమావేశం


పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని ఆదివారం జరిగిన అఖిలపక్ష సమావేశంలోనే స్పష్టమైంది. సమావేశం అసాంతం వాడివేడిగా సాగినట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడి, అనంతర పరిణామాలపై పార్లమెంటులో చర్చించాల్సిందేనని, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఉభయ సభలు సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్షాల సహకారం కోసం ఆదివారం ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. కేంద్ర మంత్రి జెపి నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి 51 రాజకీయ పార్టీలకు చెందిన 54 మంది నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రతిపక్షాలు పహల్గామ్, ఆపరేషన్ సిందూర్, డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన, బీహార్ ఓటర్ల జాబితా, మణిపూర్ అశాంతి, నిరుద్యోగం, రైతులు, దేశ, విదేశాంగ విధానం తదితర అంశాలు లేవనెత్తాయి. అయితే, సభ సజావుగా జరిగేలా చూడాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఆయా అంశాలపై నిర్మాణాత్మక చర్చకు హామీ ఇచ్చింది. అనంతరం కాంగ్రెస్ నేతలు ప్రమోద్ తివారీ, గౌరవ్ గొగోరు మాట్లాడుతూ పహల్గామ్, దానిపై లెఫ్టినెంట్ గవర్నర్ ఇచ్చిన ప్రకటక తీవ్రమైందన్నారు. ప్రభుత్వం దీనిపై పార్లమెంట్‌లో తన వైఖరి స్పష్టంగా తెలపాలని డిమాండ్ చేశారు. అలాగే భారత్ గౌరవాన్ని, సైన్యం ధైర్యాన్ని ప్రశ్నించే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాల్సిందేనన్నారు. దీంతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. వీటిపైనా ప్రధాని సమాధానం ఇవ్వాలన్నారు. అలాగే, రక్షణ, విదేశాంగ విధానంపై మోడీ సభలో ప్రసంగించాలన్నారు. రెండున్నరేళ్లు గడిచినా మణిపూర్‌లో అశాంతి కొనసాగుతుందని, మోడీ ఇప్పటికీ అక్కడ సందర్శించి భరోసా కల్పించడం లేదని విమర్శించారు. ఆప్ ఎంపి సంజరు సింగ్ మాట్లాడుతూ.. వాణిజ్య ఒప్పందం పేరుతో కాల్పుల విరమణ ప్రకటించేలా చేశానని ట్రంప్ చెబుతున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. జెఎంఎం ఎంపి మహువా మాంఝీ మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి లేవనెత్తినట్లు తెలిపారు. ఒడిశాలో మహిళలపై జరుగుతున్న దారుణాలపై బిజెడి ఎంపి సస్మిత్ పాత్ర లేవనెత్తారు.

### అన్ని అంశాలూ చర్చించేందుకు సిద్ధం : కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. అఖిలపక్ష సమావేశం నిర్మాణాత్మకంగా జరిగిందన్నారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశంపై మీడియా ఆయనను ప్రశ్నించగా.. ఆపరేషన్ సిందూర్ వంటి ముఖ్యమైన అంశాలపై పార్లమెంటులో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు సంబంధించి ఆయన స్పందిస్తూ.. ఈ దిశగా ఇప్పటికే వంద మంది ఎంపిలు సంతకాలు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై డొనాల్డ్ ట్రంప్ ప్రకటనకు సంబంధించి సభలో చర్చిస్తామని వెల్లడించారు. ఈ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ సైతం పాల్గొంటారని చెప్పారు. ఇక ఈ వర్షకాల సమావేశాల్లో ఆమోదం కోసం 17 బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అఖిలపక్ష సమావేశంలో కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, ఎల్ మురుగన్, అనుప్రియ పటేల్ (అప్నాదల్), రాందాస్ అథ్వాలే (ఆర్‌పిఐ), జైరాం రమేష్, కె సురేష్ (కాంగ్రెస్), సుప్రియా సులే (ఎన్‌సిపి), తిరుచ్చి శివ, టిఆర్ బాలు (డిఎంకె), రామ్‌గోపాల్ యాదవ్ (ఎస్‌పి), సంజరు సింగ్ (ఆప్), జాన్ బ్రిట్టాస్ (సిపిఎం), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టిడిపి), పిల్లి సుభాష్ చంద్రబోస్, మద్దిల గురుమూర్తి, తనుజా రాణి (వైసిపి), బాలశౌరి (జనసేన), కెఆర్ సురేష్ రెడ్డి (బిఆర్ఎస్), సస్మిత్ పాత్ర (బిజెడి), ఎన్‌కె ప్రేమచంద్రన్ (ఆర్ఎస్‌పి), మహువా మాఝీ (జెఎంఎం) తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మరో ఘనత

### మలేరియా వ్యాక్సిన్ 'అడ్‌ఫాల్సివాక్స్' అభివృద్ధి



**న్యూఢిల్లీ, జూలై20:** భారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ , డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ సంయుక్తంగా 'అడ్‌ఫాల్సివాక్స్' అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ–క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్–ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది. దీని ద్వారా విస్తృత ప్రజారోగ్య ప్రయోజనాలను సాధించడం లక్ష్యంగా ఉంది. 'మేక్ ఇన్ ఇండియా' ఉద్దేశాన్ని నెరవేర్చే ఈ స్వదేశీ వ్యాక్సిన్, మలేరియా నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి దశలో ఉంది మరియు ఇంకా వాణిజ్య లేదా క్లినికల్ ఉపయోగం కోసం అందుబాటులో లేదు

# బోనమెత్తిన భాగ్యనగరం





అభివృద్ధికి కావాల్సిన నిధులు అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలపాలని అమ్మవారిని కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో అమ్మవారికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ బంగారు బోనం సమర్పించారు. కేంద్రమంత్రి బండిసంజయ్, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, మాధవీ లత మహంకాళిని దర్శించుకున్నారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో తులతూగాలని, ఆయురారోగ్యాలు చేకూర్చాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులకు 3 ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. 1200 మంది పోలీసులతో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాయింట్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. హైదరాబాద్ చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డితో కలిసి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. బోరబండలో పోచమ్మ ఆలయాన్ని మంత్రి తుమ్మల దర్శించుకున్నారు. అంబర్‌పేట, నారాయణగూడ విఠల్‌వాడీ ఆలయాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పూజలు చేశారు. అంబర్ పేట మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరపున నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ బోనం సమర్పించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు.









# అమెరికా వెళ్ళేది నేను కాదు.. ఎర్రబెల్లినే

### రాజకీయంగా ఆయనకు రిటైర్మెంట్ ఇస్తా

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టాలి

### పాలకుర్తిలో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి





తొర్రూరు జూలై 20(క్విక్ టుడే న్యూస్)

స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గల్లంత కావడం ఖాయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం మండలంలోని సోమారం గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఝాన్సీ రెడ్డి గ్రామానికి చేరుకోగానే డప్పు, ఒగ్గుడోలు చెప్పులు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...కూతురు వయసున్న యశస్విని రెడ్డి పై 48 వేల ఓట్ల తేడాతో ఎర్రబెల్లి చిత్తుచిత్తుగా ఓడిపోయాడని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే ఫలితం బీఆర్ఎస్ కు పునరావృతం అవుతుందన్నారు. యశస్విని రెడ్డి, తాను అత్తా కోడలు లా కాకుండా తల్లి బిడ్డలా ఉంటున్నామని,మా మధ్య విభేదాలు సృష్టించడానికి గులాబీ చీడపురుగులు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.తాను అమెరికాకు వెళ్తానని,ఇక్కడ అందుబాటులో ఉండనని దుష్ప్రచారం చేస్తున్నారని,ప్రచారం చేస్తున్న ఎర్రబెల్లినే అమెరికాకు పంపిస్తానే తప్ప పాలకుర్తిని వదిలి నేను ఎక్కడికి వెళ్ళబోనన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం ఉన్నంతవరకు తనను ఎవరు ఏమీ చేయలేరన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొందన్నారు.ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేసిన నాయకులను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని, వారికి భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తానని స్పష్టం చేశారు. పాత, కొత్త కలయికతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నానని, అందరూ సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. సోమవారం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఇందిరా క్రాంతి పథకం కింద ఎస్సీలకు నాటి వైయస్సార్ ప్రభుత్వం భూములు ఇచ్చిందని, ఆ భూముల్లోకి వెళ్ళేందుకు రూ.10 లక్షలతో దారి ఏర్పాటు చేస్తానని తెలిపారు. సోమారం, జమస్తాన్ పురం గ్రామాల్లో రూ.36 లక్షలతో సీసీ రోడ్లు ఏర్పాటు చేయించామని, మరో రూ. 20 లక్షలతో మరికొన్ని ఏర్పాటు చేస్తామన్నారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ప్రజాభిమానం పొంది ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కొండ మధుసూదన్ రెడ్డి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,మండల కోఆర్డినేటర్లు ఎర్రబెల్లి రాఘవరావు, చాపల బాపురెడ్డి,జాటోత్ నెహ్రూ నాయక్, సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,పెదగాని సోమయ్య,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,నాయకులు ధరావత్ రాజేష్ నాయక్,రామచంద్రయ్య, గుండాల నర్సయ్య,ధరావత్ సోమన్న,గంజి ప్రసాద్ రెడ్డి, విద్యాకర్ రెడ్డి,సహదేవ్,గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.







## అమ్మవారికి బోనం సమర్పించిన రాగిరి మోహన్ రెడ్డి దంపతులు

### ఎర్రకుంట నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నాచారం,జులై 20 (క్విక్ టుడే న్యూస్):

ఎర్రకుంట నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం రోజు ఘనంగా బోనాల ఉత్సవం జరిగాయి. ఈ సందర్భంగా రాగిరి మోహన్ రెడ్డి తన సతీమణి జ్యోతితో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు రాగిరి మోహన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి రామచంద్రారెడ్డి లావణ్య దంపతులు, మధుసూదన్ రెడ్డి పద్మ దంపతులు, కమిటీ సభ్యులు నర్సింగరావు, బిక్షపతి, వాసు, శ్రీమూర్తి నాగరాజు, ఆశన్న పాల్గొన్నారు.





## సోమారం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### 'స్థానికం'లో మద్దతుగా నిలవాలి

### పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్

తొర్రూరు జూలై 20(క్విక్ టుడే న్యూస్)

తన రాజకీయ అభివృద్ధికి అన్నివేళలా అండగా నిలిచిన సోమారం గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం మండలంలోని సోమారం గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ..... సోమారం ప్రజలు గత కొన్ని దశాబ్దాలుగా తన నాయకత్వాన్ని బలపరుస్తున్నారని, తన దుఃఖంలో, సంతోషంలో గ్రామ ప్రజలు భాగస్వాములయ్యారని.. వారి రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. త్వరలో తన తల్లి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నానని, దానికై రూ.25 లక్షలు డిపాజిట్ చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ట్రస్టు ద్వారా గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ఆదుకుంటానని తెలిపారు. ట్రస్టును సైతం గ్రామస్తులే నిర్వహిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ నాయకులను కలుపుకొని పోవడానికి కృషి చేయాలని, నాయకులను కలుపుకోకపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. తాను బ్రాహ్మణుడినని.. తనకు పెళ్లి మంత్రాలు వచ్చు... చావు మంత్రాలు వచ్చునని పేర్కొన్నారు. 2001 నుంచి తాను చెప్పినవారు గెలిచారని... అదే కోవలో తాను చెప్పిన మేరకు తాజా ఎన్నికల్లో ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి విజయం సాధించిందని తెలిపారు. మనకు మద్దతుగా నిలిచిన వారికి అండగా ఉంటామని, ఇబ్బందులు కలిగిస్తే తగు రీతిలో సమాధానం చెప్తామని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు జాటోత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ లు తమ్మడపల్లి సంపత్, బానోతు చందులాల్, దర్శల కర్ణాకర్, యాకాంతం, స్థానికులు పాల్గొన్నారు.





## వాలీబాల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



అప్పిడి వెంకట్ రెడ్డి



కొమ్మన బోయిన వెంకన్న



బాద యాకసాయి

**తొర్రూరు జూలై 20(క్విక్ టుడే న్యూస్):**
వాలీబాల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా అప్పిడి వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. 2025–26 సంవత్సరానికి గాను వాలీబాల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీని డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులుగా గౌడిశాల నగేష్, ప్రధాన కార్యదర్శిగా కొమ్మనబోయిన వెంకన్న, కోశాధికారిగా బాద యాక సాయిలు, ఉపాధ్యక్షులుగా పేరం ప్రవీణ్ కుమార్, మేరుగు రమేష్, సంయుక్త కార్యదర్శులుగా ఊడుగుల మధుకర్, కారంపూరి సురేష్, సమన్వయకర్తగా గుర్రం వెంకన్న, సలహాదారులుగా కొండం జనార్ధన్ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జోగు వెంకన్న సూరం ఉపేందర్ రెడ్డి రాయిపల్లి యాకయ్య, రేవూరి శ్రీధర్, జాఫర్ అలీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక పర్యవేక్షకులుగా ప్రవీణ్ రెడ్డి, వెంకన్న దర్గా హుస్సేన్ రంజాన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, వెంకన్న లు మాట్లాడుతూ... విధి నిర్వహణలో బిజీగా ఉండే ఉద్యోగులకు ఆటవిడుపును ఇవ్వడం కోసం వాలీబాల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పాటు చేసి రోజు ఆటలు ఆడేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వాలీబాల్ టోర్నీలు నిర్వహించి ఉద్యోగులు పాల్గొనేలా కృషి చేస్తామని తెలిపారు.

## ఎన్ఎఫ్ సీ నగర్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**ఘట్ కేసర్, జూలై 20 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల పండుగ వేడుకలు ఎన్ ఎఫ్ సి నగర్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్, బొక్కోనిగూడ, చందుపట్ల గూడ గ్రామాలలో గ్రామదేవతలైన చిత్తారమ్మ, పోచమ్మ ఆలయాల వద్ద భక్తులు మహిళలు ప్రత్యేక పూజలు జరిపి బోనాలను సమర్పించారు. శివశత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు చందుపట్ల అశ్విని వెంకటరెడ్డి, కొమ్మ గోని రమాదేవి మహిపాల్ గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంపాల రమేష్, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, లింగస్వామి, సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆల్వ వీరారెడ్డి, స్థానిక నాయకులు వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి బోడిగే సంధ్య భాస్కర్ గౌడ్ భారీ విరాళం



**పీర్జాదిగూడ, జూలై 20 (క్విక్ టుడే న్యూస్):**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్‌లోని పర్వతాపూర్‌లో ఉన్న శ్రీ పోచమ్మ గుడి (ఆరోరా కాలేజ్ సమీపంలో) పునర్నిర్మాణ పనులకు బొడిగె సంధ్య భాస్కర్ గౌడ్ రూ. 51,116 భారీ విరా ళాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పుర ప్రముఖు లు, మరియు ఇతర ప్రముఖు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.త్వరలోనే అమ్మవారి విగ్ర హ ప్రతిష్టాపన మహోత్సవం కూడా జరగనున్నందున, దేవాలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు ఒక విజ్ఞప్తి చేశారు. చందాలు రాసిన దాతలు మిగిలిన మొత్తాన్ని త్వరగా చెల్లించి, అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. ఈ విరాళం తో ఆలయ పునర్నిర్మాణ పనులు మరింత వేగవంతం అవుతాయని ఆలయ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా బోనాలు

**మేడ్చల్ మల్కాజిగిరి, జూలై20 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటే ప్రముఖ హిందూ పండుగ బోనాలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లావ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం నుంచి వందలాదిమంది మహిళలు సంప్రదాయ బద్ధంగా అలంకరించిన బోనాలతో దేవాలయాలను దర్శించుకుని అమ్మవారికి నైవేద్యం అర్పించారు.



# ఎమ్మెల్యే నిర్వాకంతో రైతులకు నష్టం

### పంటలకు సాగునీరు అందించాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు




**తొర్రూరు జూలై 20(క్విక్ టుడే న్యూస్)**
స్థానిక ఎమ్మెల్యే నిర్వాకంతో రైతులకు నష్టం వాటిల్లుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు, శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులు నాట్లు వేసుకుంటున్న తరుణంలో సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, సరైన సమయంలో నీరు విడుదల చేయకపోవడం వల్ల రైతులు గోసపడుతున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఎస్సారెస్పీ డిబీఎం 57, 59 , 60 కాలువల ద్వారా నీరు అందించాల్సి ఉన్నా కాలయాపన చేయడం దారుణమన్నారు. రైతులకు సాగునీరు అందించాలని మాజీ మంత్రి దయాకర్ రావు పాదయాత్ర చేసేవరకు ఎమ్మెల్యేకు ఉలుకు, పలుకు లేదన్నారు. అధికారులతో హడావుడిగా సమీక్షలు జరిపిన ఎమ్మెల్యే ఇంతవరకు ఎందుకు నీరు విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుభవ రాహిత్యంతో వ్యవహరిస్తుందని, వ్యవసాయం, రైతు సంక్షేమంపై వారికి అవగాహన లేదన్నారు.దయాకర్ రావు మంత్రిగా ఉన్న సమయంలో సాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాడని, అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష జరిపి కాలువలకు నీరు వచ్చేలా నిరంతర కృషి చేశాడని గుర్తు చేశారు. మూడు రోజుల్లో ఎస్సారెస్పీ కాలువలకు నీరు వదలక పోతే నిరసన ప్రదర్శనలు, పొలాల వెంట పాదయాత్రలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమోస ప్రమోద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్యామకూరి ఐలయ్య, కాలు నాయక్, ప్యాక్స్ డైరెక్టర్ జనార్ధన్ రాజు, రాయిశెట్టి వెంకన్న, లేగల వెంకటరెడ్డి, పులి వెంకన్న, జాటోత్ స్వామి, చక్కిలేల మణిరాజ్, తూర్పాటి రవి, పేర్ల జంపన్న, పులి సోమలింగం, పెద్ద బోయిన రామ్మూర్తి యాదవ్, మంగళంపల్లి ఆశయ్య, నిమ్మల శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, గడ్డం శివమణి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందన



**వరంగల్ జూలై 20(క్విక్ టుడే న్యూస్):**
మహా నగరంలో స్పోర్ట్స్ స్కూల్, ఆధునిక సదుపాయాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి , రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి కలిసి విన్నవించారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ సానుకూల స్పందించారని, ప్రాంత అభివృద్ధిలో ఇదొక మరొక చారిత్రక ముందడుగు పడిందన్నారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ లో స్పోర్ట్స్ అకాడమీ స్కూల్, క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేలు వినతి పత్రాన్ని అందించారు. ఈ అభివృద్ధి ప్రతిపాదనను సీఎంకు వివరంగా విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి,కావాల్సిన విధి విధానాలను రూపొందించాలని కోరారు. ఎమ్మెల్యేల ఐకమత్యం, కృషి ఫలితంగా ఈ మౌలిక సదుపాయాలు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహా నగర ప్రజల కలలుగా ఉన్న క్రీడా మైదానం ఇప్పుడు నెరవేరే దశలో ఉందన్నారు. సానుకూలంగా స్పందించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు యువతకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఆటల్లో ప్రతిభను వెలికితీసే మార్గంగా మారుతాయన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఒక్కొక నియోజకవర్గం, ఒక్కొక నాయకుని కాదు ఈ అభివృద్ధి మొత్తం వరంగల్ నగరానికి చెందిందన్నారు. మనం అందరం కలిసి చేస్తే ఇలా సాధ్యమవుతుంది అన్నదానికి ఇది బలమైన ఉదాహరణ అని అన్నారు. ప్రత్యేకమైన స్పోర్ట్స్ అకాడమీ, ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానం వంటి ప్రాజెక్టులు, వరంగల్ నగరాన్ని క్రీడా రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేస్తాయని ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, యశస్విని రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభానికి సంబంధించిన భూమి, బడ్జెట్, కార్యాచరణ ప్రణాళికలు త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామన్నారు.

## చెంగిచెర్ల శ్రీ లక్ష్మి నగర్ కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించిన కొత్త రవిగౌడ్




**మేడిపల్లి, జూలై 20 (క్విక్ టుడే న్యూస్):**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని చెంగిచెర్ల శ్రీ లక్ష్మి నగర్ కాలనీ ముఖద్వార ప్రారంబోస్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి శ్రీ లక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షులు నర్సింహా చారి,కాలనీ కమిటీ సభ్యులు కాలనీవాసులతో కలసి శ్రీ లక్ష్మి నగర్ కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా కాలనీవాసులు కాలనీలో సిసి రోడ్డు, డ్రైనేజీ సమస్యలను రవి గౌడ్ ద్రుష్టికి తీసుకుపోగా త్వరలోనే కాలనీలో సిసి రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ నాయకులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

